www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450




# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NNTV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక :26 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 19 ఆదివారం, ఏప్రిల్ 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 26 | Rangareddy | Editor : Yela.Purushotham | 19 Sunday, APRIL 2026 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## మేడేను విజయవంతం చేయాలి






- ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రయ్య
- మేడే ఉత్సవాల నేపథ్యంలో శంషాబాద్ వద్ద వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన చంద్రయ్య
- శంషాబాద్‌లో కే. రామస్వామి అధ్యక్షతన ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం
- కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 18 (నగరనిజం ప్రతినిధి):** మేడే ఉత్సవాలను జయప్రదం చేయడానికి కమ్యూనిస్టు నేతలు కార్యకర్తలు కంకణ బద్దులు కావాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రయ్య పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ నిబంధనలను రద్దు చేసేదాకా ఏఐటీయూసీ పోరాటం కొనసాగిస్తుందని చంద్రయ్య ప్రకటించారు. మే డే ఉత్సవాల నేపథ్యంలో శనివారం నాడు రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో కే రామస్వామి అధ్యక్షతన నిర్వహించిన ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన చంద్రయ్య..... మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా లక్షలాది మంది కార్మికులు ఉన్నారని, వారందరి హక్కుల సాధన కోసం ఏఐటియుసీ అలుపెరుగని పోరాటం కొనసాగిస్తుందని చంద్రయ్య ప్రకటించారు. రంగారెడ్డి జిల్లాలోని కార్మికుల సమస్యలు, వారి హక్కుల సాధన కోసం పోరాటాలు కొనసాగించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేసేదాకా ఏఐటీయూసీ పోరాటం కొనసాగిస్తుందని చంద్రయ్య స్పష్టం చేశారు.

### కార్మికుల హక్కుల సాధన కోసం అలుపెరుగని పోరాటం

### పానుగంటి పర్వతాలు

రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా కార్మికుల హక్కులు, వారి సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ అలుపెరుగని పోరాటం కొనసాగిస్తుందని రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ప్రకటించారు. కార్మికులకు, దినసరి ఉద్యోగులకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా పరిధిలో వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని, దీంతో కార్మికులు దినదిన గండంగా గడుపుతున్నారని పర్వతాలు ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లు కార్మికుల శ్రమను దోచుకుంటూ వారిపై పెత్తనం చెలాయిస్తున్నారని, వారి శ్రమను దోచుకుంటూ ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే పోరాట కేంద్రంగా కార్మిక వర్గం మేడేను నిర్వహించాలని పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి, జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్, జిల్లా కార్యదర్శిలు ఎస్ మల్లేష్, వనంపల్లి జైపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు టీ నర్సింహారెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు, సీపీఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రా గిరి, సక్రు నాయక్, కే రాజు, బాబురావు, ప్రభాకర్, శివయ్య, రామచంద్రయ్య, పార్టీ జిల్లా సమితి సభ్యులు కాజా పాషా, మండల ఉపాధ్యక్షుడు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ చెరువులలో దోమలమందుపిచికారీ

- మున్సిపల్అధికారులకుకృతజ్ఞతలుతెలియజేసిన తుంగతుర్తి రవి



**మేడిపల్లి,ఎప్రిల్18(నగరనిజం)**మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్,పీర్జాదిగూడ డివిజన్ చెరువులలో శనివారం మున్సిపల్ అధికారులు డ్రోన్ సహాయంతో దోమల మందుపిచికారీకార్యక్రమాన్నినిర్వహించారు. ఇటీవలదోమలువిపరీతంగాపెరుగుతున్నతరుణంలోదోమల మందు పిచికారీ కార్యక్రమాన్ని చేపట్టినట్లుఅధికారులు తెలిపారు. అదేవిధంగా, చెరువులో పేరుకుపోయిన గుర్రపుడెక్కనుతొలగించేందుకు టెండర్ ప్రక్రియ పూర్తయ్యిందని, అతి త్వరగా పూర్తిస్థాయిలో శుభ్రపరిచేచర్యతీసుకుంటామనిఅధికారులు వెల్లడించారు. దోమల నివారణ కోసం చేపట్టిన ఈచర్యలనుఅభినందిస్తూ,ఎం ఎం సి బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ శైలజకి పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్తుంగతుర్తిరవికృతజ్ఞతలుతెలిపారు. అలాగే పీర్జాదిగూడ,మేడిపల్లి, పర్వతపూర్ ఏరియాలో దోమల నివారణకు శాశ్వత పరిష్కారం చూపించాలని మున్సిపల్ అధికారులకువిజ్ఞప్తిచేశారు. ఈకార్యక్రమంలో డి ఈ జాహ్నవి,ఏ ఈ ఈ మహేష్, ఎంటమాలజిస్ట్ రాంబాబు,ఎస్ ఎఫ్ ఏ నరేష్ తదితర ఎం ఎం సి సిబ్బంది పాల్గొన్నారు.

## సదాశివపేట పట్టణంలోని హజరత్ మహబూబ్ పాశ దర్గా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న జగ్గారెడ్డి



**సదాశివపేట ఏప్రిల్ 18 (నగరనిజం న్యూస్ )**సదాశివపేట పట్టణం లోని హాజరత్ మహబూబ్ పాశ దర్గా లో జరిగిన ఉర్సు ఉత్సవాల్లో టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు. గత మూడు రోజులు గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ దర్గా లో హజరత్ సయ్యద్ షా మహమ్మద్ సాహబ్ 422 వ ఉర్సే షరీఫ్ మరియు హజరత్ మహబూబ్ పాశ 52 వ ఉర్సే షరీఫ్ ఉత్సవాలు సంయుక్తంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా జరిగిన కవ్వాలి కార్యక్రమం ఆహుతులను అలరించింది. కవ్వాలి కార్యక్రమం నిర్వాహకులను, దర్గా కమిటీ సభ్యులను జగ్గారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయని, కవ్వాలి కార్యక్రమం బాగుందని నిర్వాహకులను అభినందించారు.

## ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులుగా ఎంజే వినోద్ కుమార్



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 18 ( నగరనిజం ) :** ఈ నెల 15,16, 17 తేదీలలో హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో జరిగిన ప్రజానాట్యమండలి తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలలో నూతన రాష్ట్ర అధ్యక్షులుగా ఎంజే వినోద్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. 1991 నుండి ప్రజానాట్యమండలిలో పనిచేస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. కళ కళ కోసం.. కళా ప్రజల కోసం అనే నినాదంతో అనునిత్యం ప్రజా సమస్యలపై కాలుకు గజ్జ కట్టి భుజాన గొంగడేసి గొంతెత్తి పాడుతూ పోరాటం చేస్తున్న సంఘం కేవలం ప్రజానాట్యమండలి మాత్రమేనని అన్నారు. ప్రజానాట్య మండలి అక్షరాస్యత ఉద్యమం, మూఢనమ్మకాలు, కుల నిర్మూలన, ప్రస్తుతం యువతను చెడుదారి పట్టిస్తున్న డ్రగ్స్, గంజాయి వంటి అనేక సమస్యలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యం చేస్తుందన్నారు. కళాకారులను ప్రభుత్వాలు ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా పోరాటాల్లోనూ ప్రజా వ్యతిరేక విధానాలపైన వీధి నాటకాలు, పాటలు, ఇతర జానపద కళారీతులలో ప్రజల పక్షాన ప్రచారం చేస్తూ, భవిష్యత్తులోనూ ఈ ఒరవడిని కొనసాగిస్తామని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తమ కర్తవ్యాన్ని కళా రూపాల్లో వినిపిస్తామని తెలిపారు. ప్రజానాట్య మండలి బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తమ ప్రజా కళలతో ప్రజలను చైతన్యం చేయడంలో ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్తశుద్ధితో పనిచేస్తానని స్పష్టం చేశారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రజానాట్య మండలి సభ్యులకు, పెద్దలకు ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉద్యమం చేసిన సాధించిన తెలంగాణను తేజస్వీ అవమానించారు

- పొన్నం ప్రభాకర్
- తేజస్వీ మాట్లాడుతుంటే బీజేపీ ఎంపీలు నోరు మెదపలేదని విమర్శ
- తేజస్వీ చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్
- మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెడితే కాంగ్రెస్ మద్దతిస్తుందని వ్యాఖ్య



**హైదరాబాద్,నగరనిజం:** దశాబ్దాలుగా ఉద్యమం చేసి సాధించుకున్న తెలంగాణను బీజేపీ కర్ణాటక ఎంపీ తేజస్వీ సూర్య అవమానించారని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలం గాణ రాష్ట్ర ఏర్పాటును ఆయన అవమాని స్తుంటే తెలంగాణ బీజేపీ ఎంపీలు నోరు కూడా మెదపలేదని విమర్శించారు. తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలు పార్లమెంట్ రికార్డుల్లో ఉండకూడదని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్ బిల్లుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నాన్ని విపక్షాలు అడ్డుకున్నాయని మంత్రి అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్‌తో కలపకుంటే కాంగ్రెస్ పార్టీ సహా ఇండియా కూటమి మద్దతిస్తుందని హామీ ఇచ్చారు. కానీ కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా డీలిమిటేషన్‌తో కలిపి మహిళా రిజర్వేషన్ బిల్లును లోక్ సభలో ప్రవేశపెట్టిందని పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు.

## మహిళల హక్కుల కోసం బాలాజీనగర్

## చౌరస్తాలో రాస్తా రోకో



**నగర నిజం న్యూస్ , జవహర్ నగర్, తేదీ: 18 ఏప్రిల్:** దేశ మహిళల సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు మహిళలకు సమాన హక్కులు కల్పించే చారిత్రాత్మక నిర్ణయమని స్థానిక మహిళా నాయకులు పేర్కొన్నారు. మహిళలకు రాజకీయ అవకాశాలు విస్తరించే ఈ బిల్లును వ్యతిరేకించడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మహిళల హక్కుల విషయంలో పెద్ద పెద్ద ప్రకటనలు చేసే కాంగ్రెస్ కూటమి ఈ బిల్లుకు వ్యతిరేకంగా వ్యవహరించడం అన్యాయమని విమర్శించారు. మహిళల అభివృద్ధిని అడ్డుకునే విధానాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.ఈ నేపథ్యంలో నిరసనగా బాలాజీనగర్ చౌరస్తాలో మహిళలు, నాయకులు కలిసి రాస్తా రోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొని నినాదాలు చేస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కాంగ్రెస్ తన వైఖరిని మార్చుకుని మహిళల పక్షాన నిలవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలే తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు.



# యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యుల అరుదైన చికిత్స






- **సమయానికి స్పందించి రోగి ప్రాణాలు**

**కాపాడిన వైద్యులు**

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 18 ( నగరనిజం ) :** హైదరాబాద్‌లో వైద్య రంగంలో మరో ప్రేరణాత్మక ఘటన చోటుచేసుకుంది. ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికి చేరిన 40 ఏళ్ల వ్యక్తిని అత్యాధునిక న్యూరో క్రిటికల్ కేర్‌తో వైద్యులు సురక్షితంగా కాపాడిన సంఘటన నగరంలో చర్చనీయాంశమైంది. ఈ విజయవంతమైన చికిత్స యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో జరిగింది. తీవ్రమైన తలనొప్పి, వరుస వాంతులతో బాధపడుతూ వచ్చిన రోగి పరిస్థితిని వైద్యులు వెంటనే గుర్తించారు. అత్యవసరంగా నిర్వహించిన సీటీ స్కాన్‌లో మెదడులోని సిరెబెల్లం భాగంలో రక్తస్రావం జరిగినట్లు తేలింది. ఈ పరిస్థితి అత్యంత ప్రమాదకరమైందిగా వైద్యులు పేర్కొన్నారు. సమయానికి చికిత్స అందించకపోతే కోమా లేదా మరణానికి దారితీసే ప్రమాదం ఉన్నదని వెల్లడించారు. సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ బెట్ల ఆధ్వర్యంలో వైద్య బృందం రోగిని ఐసీయూలో చేర్చి ప్రత్యేక చికిత్స ప్రారంభించింది. రోగికి ఇప్పటికే రుమాటిక్ హార్ట్ డిసీజ్, మైట్రల్ స్టెనోసిస్, మైట్రల్ రిగర్జిటేషన్ వంటి గుండె సమస్యలు ఉండటం, అలాగే రక్తాన్ని పలుచన చేసే మందులు వాడటం వల్ల పరిస్థితి మరింత క్లిష్టమైంది. అయినప్పటికీ, న్యూరో, కార్డియాలజీ, క్రిటికల్ కేర్ నిపుణులు సమన్వయంతో చికిత్స అందించారు. యాంటికోగ్యులెంట్ మందులను వెంటనే నిలిపివేయడం, మెదడు వాపును తగ్గించే చికిత్స, ఫిట్స్ నివారణ మందులు, రక్త గడ్డకట్టే లోపాల సరిదిద్దడం వంటి చర్యలు చేపట్టారు. రోగి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, శస్త్రచికిత్స అవసరం లేకుండా కన్జర్వేటివ్ విధానంలోనే చికిత్స కొనసాగించారు. చికిత్సకు అనుకూలంగా స్పందించిన రోగి క్రమంగా కోలుకుని పూర్తి స్పృహను తిరిగి పొందాడు. చేతులు, కాళ్లు సాధారణంగా కదిలించగలిగాడు. ఆసుపత్రిలో ఉన్నంత కాలం ఎలాంటి న్యూరోలాజికల్ సమస్యలు తలెత్తలేదు. అనంతరం పూర్తిగా స్థిరమైన ఆరోగ్య స్థితిలో రోగిని డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సీ సంతోష్ కుమార్ మాట్లాడుతూ... గుండె సంబంధిత సమస్యలు, మెదడు రక్తస్రావం రెండూ కలిసివచ్చిన క్లిష్ట పరిస్థితిలో సమయానికి తీసుకున్న నిర్ణయాలు, నిపుణుల సమన్వయం ఈ విజయానికి ప్రధాన కారణాలు అని తెలిపారు. ఈ ఘటన ద్వారా ప్రాణాపాయ న్యూరోలాజికల్ పరిస్థితుల్లో సమయానికి నిర్ధారణ, నిపుణుల వైద్యం, మల్టీడిసిప్లినరీ సమన్వయం ఎంత ముఖ్యమో మరోసారి రుజువైంది. యశోదా ఆసుపత్రి వైద్య బృందం చూపిన నైపుణ్యం, అత్యవసర వైద్య సేవల్లో వారి ప్రతిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో యశోద సూపర్ స్పెషాలిటీ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర, మేనేజింగ్ వాసుకిరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యాష్ కంపెనీ లో అగ్ని ప్రమాదం



**నగర నిజం ఏప్రిల్ 18** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ జీహెచ్‌ఎంసీ పరిధిలోని దయారా మెడికల్ డివైజ్ పార్క్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. పార్క్‌లో ఉన్న యాష్ కంపెనీలో శుక్రవారం ఒక్కసారిగా మంటలు చెలరేగి దట్టమైన పొగలు వ్యాపించాయి. దీంతో మెడికల్ డివైజ్ పార్క్ పరిసరాలు కిలోమీటర్ల మేర పొగమంచుతో కమ్ముకున్నాయి.సమాచారం ప్రకారం, యాష్ కంపెనీలో ఫ్యాన్ల తయారీ జరుగుతున్న సమయంలోనే ఈ ప్రమాదం సంభవించింది. కంపెనీలో సుమారు రెండు వేల మంది కార్మికులు పనిచేస్తుండగా, మంటలు వ్యాపించడంతో వారు భయంతో ఒక్కసారిగా బయటకు పరుగులు తీశారు.అగ్ని ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ ఘటనతో సమీపంలోని ఇతర కంపెనీల కార్మికుల్లో కూడా భయాందోళనలు నెలకొన్నాయి. అగ్ని ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రాణనష్టం జరిగినట్లు అధికారిక సమాచారం వెలువడలేదు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అయ్యప్ప స్వామి దేవాలయం వార్షికోత్సవంలో

# పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



**నగర నిజం ఏప్రిల్ 18** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో గల అయ్యప్ప స్వామి దేవాలయం 18వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సపానదేవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, సంజీవ రెడ్డి, నరసింహ రెడ్డి, ప్రకాష్ రావు, మాణిక్ ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

### సచివాలయంలో మంత్రి గడ్డం వివేక్ ని కలిసిన కాట శ్రీనివాస్ గౌడ్

- **అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు**

**తీసుకుంటామని మంత్రి హామీ**



**నగర నిజం ఏప్రిల్ 18** సంగారెడ్డి జిల్లా తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర శాఖల మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామిని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పటాన్‌చెరు మండలానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులు, అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా స్థానిక మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు ఇతర ప్రజా సమస్యలపై చర్చించారు.ఈ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారు. ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# ప్రపంచంలో భారతీయ సంస్కృతి ఎంతో విలువైనది..

- **వికాస్ డి ఈ డి ట్రెడిషనల్ కళాశాల లో**

**ట్రెడిషనల్ డే.**

- **పాల్గొన్న వికాస్ శిక్ష సమితి కరస్పాండెంట్**

**.జి. ఎన్. రాజేంద్రప్రసాద్.**




మొయినాబాద్, ఎప్రిల్ 18 ( నగర నిజం): ప్రపంచంలోనే భారతీయ సాంస్కృతి సాంప్రదాయ పద్ధతులు కట్టుబొట్టు నడవడిక ఎంతో గొప్పదని వికాస్ శిక్షా సమితి కరస్పాండెంట్ జి ఎన్ రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారము మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు సమీపంలో గల వికాస్ డిఈడీ కళాశాలలో ట్రెడిషనల్ డే ను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వికాస్ శిక్షా సమితి కరస్పాండెంట్ జి ఎన్ రాజేంద్రప్రసాద్ పాల్గొని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా డి ఈ డి చదువుతున్న మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం దాతలు సాంప్రదాయ దుస్తులతో అందరిని అలరిస్తూ ఆకట్టుకున్నారు ఈ సందర్భంగా కళాశాల వేదికలో భారతీయ సామస్కృతికి భిన్నంగా సాంప్రదాయ దుస్తులు కట్టుబొట్టుతో పాటు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడంతో కళాశాల ప్రాంగణం ఒక్కసారిగా ట్రెడిషనల్ డే ఆట పాటలతో మారుమోగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వికాస్ శిక్ష సమితి కరస్పాండెంట్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భారతీయ సాంస్కృతి ప్రపంచంలో అన్ని దేశాల సాంస్కృతి కన్నా గొప్ప దేశంగా భారతదేశ చాటి చెప్పిందని అన్నారు. సాంప్రదాయాన్ని గౌరవపదముగా నేటితో మోయకుండా రానున్న తరాలకు సాంస్కృతి సాంప్రదాయాలను ప్రోత్సహించాలని మనందరం కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు ఎందుకోసం అధ్యాపకులు విద్యుత్ తో పాటు పలు సాంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన పెంచాలని సూచించారు సాంస్కృతి సాంప్రదాయం లేని విద్య ఎంత నేర్చుకున్న నిరుపయోగమేనని తెలిపారు ముఖ్యంగా క్రమశిక్షణ గౌరవ సాంప్రదాయం ఎంతో అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో వికాస్ కళాశాల ప్రిన్సిపల్ కట్టెకోల రవి గౌడ్ సమస్త చైర్మన్ డాక్టర్ వి. సునీత ఆధ్యాపకులు బాలరాజ్. ఎస్ వి రావు అశోక్ సాయి తేజ. విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు..




# గోల్డెన్ అవర్ పై అవగాహన కార్యక్రమం



హైద్రాబాద్ ఏప్రిల్ 18 (నగరనిజం న్యూస్):Arrive and Aliveµµ కార్యక్రమంలో భాగంగా, ట్రాఫిక్ జజూ అవినాష్ కుమార్ నేతృత్వం,ాూఎంఠ్రీ ఙజూ రాములు ,ాజూ శ్రీనివాస్ పర్యవేక్షణలో, ాఖ సిటీ పరిధిలోని మణికేశ్వర్ నగర్ నాన్-టీచింగ్ ఫంక్షన్ హాల్‌లో గోల్డెన్ అవర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జజ ాష్ట్రతీశీటట Memorial Hospital (డా. శశాంక్ మరియు ఆసుపత్రి సిబ్బంది) సహకారంతో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, రోడ్ సేఫ్టీ సభ్యులు, సాధారణ ప్రజలు మరియు కాలేజీ విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ శశాంక్ మాట్లాడుతూ ప్రమాద బాధితుల ప్రాణాలను రక్షించడంలో "గోల్డెన్ అవర్" యొక్క ప్రాముఖ్యతను వివరించారు. తక్షణ ప్రథమ చికిత్స అందించడం, అవసరమైనప్పుడు CPR చేయడం, గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించేందుకు వెంటనే అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడం వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ కీలక సమయంలో సమయానికి వైద్య సహాయం అందించడం ద్వారా మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని మరియు ప్రాణ రక్షణ శాతం పెరుగుతుందని వివరించారు. అదనంగా "రహవీర్" మరియు "హవీ రాహత్" పథకాల గురించి కూడా అవగాహన కల్పించారు.ఆసుపత్రి సిబ్బంది ప్రాథమిక ప్రాణరక్షణ విధానాలను ప్రదర్శిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో చిక్కలగూడ,



# పార్లమెంటులో ప్రజాస్వామ్యం గెలిచింది

- **కాంగ్రెస్ సీనియర్ నేత**

**మహమ్మద్ నజీరుద్దీన్**

- **మహిళా బిల్లు పరిణామం**

**మోడీ ప్రభుత్వానికి**

**చెంపపెట్టువంటిదన్న నజీరుద్దీన్**



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 18 (నగరనిజం ప్రతినిధి):** రాజకీయ స్వార్థంతో మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన మహిళా బిల్లు వీగిపోవడం ద్వారా పార్లమెంటులో ప్రజాస్వామ్యం గెలిచిందని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా సీనియర్ నేత మహమ్మద్ నజీరుద్దీన్ అభిప్రాయపడ్డారు. ప్రతిపక్షాలపై నిందలు మోపుతూ రాజకీయ స్వార్థంతో మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన మహిళా బిల్లు వీగిపోవడం ద్వారా ఇండియా కూటమి విజయం సాధించిందని ఆయన పేర్కొన్నారు. మహిళా బిల్లు అమలు విషయంలో మొదటి నుండి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మహమ్మద్ నజీరుద్దీన్ విమర్శించారు. మహిళా బిల్లుపై మోడీ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే డీ లిమిటేషన్ బిల్లుతో సంబంధం లేకుండా 2023లో ఆమోదించినట్లుగా యధా విధంగా మహిళా బిల్లును అమలు చేస్తే సరిపోతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఉత్తరాది రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందాలనే ఏకైక లక్ష్యంతో మోడీ ప్రభుత్వం ప్రతిపక్షాలను బద్నాం చేయడానికి డీలిమిటేషన్ తో లింకు పెడుతూ మహిళా బిల్లును తెచ్చిందని ఆయన విమర్శించారు. 2023 లోనే మహిళా బిల్లు ఆమోదం పొందిందని, అలాంటప్పుడు గతంలో ప్రకటించిన విధంగా అదే బిల్లును యధాతథంగా అమలు చేస్తే సరిపోతుందని మహమ్మద్ నజీరుద్దీన్ అభిప్రాయపడ్డారు. మహిళా బిల్లు పట్ల కాంగ్రెస్ తో పాటు ఇండియా కూటమికి చిత్తశుద్ధి ఉన్నదన్న ఆయన... ఇండియా కూటమి చిత్తశుద్ధిని ఎవరూ శంకించలేరని పేర్కొన్నారు. ఇప్పటికైనా మహిళా బిల్లు పట్ల మోడీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే డీ లిమిటేషన్ తో సంబంధం లేకుండా 2023లో ఆమోదించిన మహిళా బిల్లును యధా విధంగా అమలు చేయాలని మహమ్మద్ నజీరుద్దీన్ మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియంతృత పోకడతో మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన మహిళా బిల్లు వీగిపోవడం ద్వారా ప్రజాస్వామ్యం గెలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు.

# పురస్కార గ్రహీతకు సన్మానం.



**రాయికల్ ఏప్రిల్ 18 (నగర నిజం)** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, జాతీయ తెలుగు సారస్వత పరిషత్, తెలుగు భాష చైతన్య సమితి, సర్వే జన ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ వాగ్దేవి పురస్కారం అందుకున్న చెరుకు మహేశ్వర శర్మ ను రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.తమ పాఠశాలకు చెందిన తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ రాష్ట్ర స్థాయిలో కందుకూరి వీరేశలింగం పంతులు గారి స్మారక జాతీయ వాగ్దేవి పురస్కారం అందుకోవడం అభినందనీయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.రాజశేఖర్,అయిత పద్మ,గుండేటి తరంగిణి ఏనుగు రజిత, పుర్రె రమేష్,సంగాత్రి శోభ యం.డి.రాజమహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

### పంటల వైవిధ్యీకరణ -ఎరువుల సరైన వినియోగంపై

# రైతులకు అవగాహన కార్యక్రమం

- మండల వ్యవసాయ అధికారి స్రవంతి



**మెదక్ బ్యూరో :నగర నిజం : మనోహరాబాద్, ఏప్రిల్ 18:** మనోహరాబాద్ మండలంలోని కొనైపల్లి పీటీ గ్రామంలో ఈరోజు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంటల వైవిధ్యీకరణ (జతీశీజూ ణఱజవతీంఱటఱఛ్ఱశీఅ) మరియు ఎరువుల సమర్థ వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి స్రవంతి పాల్గొని రైతులకు వివిధ పంటల మార్పిడి పద్ధతుల ప్రయోజనాలను వివరించారు. వరుసగా ఒకే పంటను సాగు చేయడం వల్ల నేల సారత తగ్గిపోతుందని, పంటల వైవిధ్యీకరణ ద్వారా దిగుబడులు పెరగడమే కాకుండా రైతులకు ఆర్థికంగా లాభం కలుగుతుందని తెలిపారు.అలాగే ఎరువుల వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ, మట్టి పరీక్షల ఆధారంగా ఎరువులు వాడితే ఖర్చు తగ్గి, పంట నాణ్యత మెరుగుపడుతుందని వివరించారు. అధిక ఎరువుల వినియోగం వల్ల నేల నాణ్యత దెబ్బతినే అవకాశముందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పెద్ద ఎత్తున పాల్గొని తమ సందేహాలను వ్యవసాయ అధికారిని అడిగి నివృత్తి చేసుకున్నారు. రైతులకు ప్రాయోగిక సూచనలు అందించడంతో కార్యక్రమం విజయవంతమైంది.

### ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ భారత్




**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 18 ( నగరనిజం ) :** ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగము ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు మరియు అధ్యాపక బృందం కళాశాల ఆవరణలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు మరి ఇతర చెత్తా చెదారాన్ని తొలగించారు. అదేవిధంగా చెట్లకు పాదులు తీసి నీరు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాధిక మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి స్వచ్ఛత పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు మన ఇంటిని మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దాంతోపాటు పరిసర ప్రాంత ప్రజలకు స్వచ్ఛత పట్ల అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఎక్కడ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయో అక్కడ వ్యాధులు రావని అన్నారు. వ్యాధులన్నింటికీ మూలం అపరిశుభ్ర పరిసరాలు అని గుర్తు చేశారు. మన కళాశాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి విద్యార్థి బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సురేశ్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎస్. రమేష్, డాక్టర్ రచన, డాక్టర్ రాకేష్ భవాని, అధ్యాపకులు జీ.రవికుమార్, డి.ఎస్.ఆర్. కృష్ణ, శంకర్ నాయక్, డాక్టర్ టి.శ్రీకృష్ణ, డాక్టర్ నరేందర్ రెడ్డి, ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మకం





- 33 శాతం రిజర్వేషన్లు మహిళా లోకానికి గొప్ప వరం
- తుర్కయాంజాల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహా రెడ్డి
- తుర్కయంజాల్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 18 ( నగరనిజం ) :** మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు పెట్టడం చారిత్రాత్మకమని బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ కూటమి వ్యతిరేకించడాన్ని నిరసిస్తూ జీహెచ్ఎంసీ 53,56 డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం తుర్కయంజాల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి మాట్లాడుతూ... మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ప్రధాని నరేంద్రమోదీకే దక్కుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ 33 శాతం రిజర్వేషన్లతో మహిళా నేతృత్వంలో అభివృద్ధికి బాటలు వేస్తుంటే, కాంగ్రెస్ మరియు 'ఇండి' కూటమి కుట్రపూరితంగా దానిని అడ్డుకుని తమ మహిళా వ్యతిరేకతను బట్టబయలు చేసుకున్నాయని అన్నారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ముమ్మాటికీ మహిళా ద్రోహులు అని ఆయన మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్లపై కాంగ్రెస్ కూటమి కాలకూట విషం కక్కిందని, మహిళలందరినీ ఓడించినందుకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కూటమి సంబురాలు చేసుకుంటుందని, ప్రతి తల్లి, అక్కా, చెల్లి ఇలా అందరికీ ఇది అవమానకరమైన రోజు అని అన్నారు. త్వరలోనే మహిళలంతా కలిసి కాంగ్రెస్ కూటమికి బుద్ధి చెప్పే రోజులు రాబోతున్నాయని, కాంగ్రెస్ పార్టీ దృష్టిలో మహిళలంటే కేవలం ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీలు మాత్రమే కావచ్చు అని అన్నారు. డీలిమిటేషన్ సాకుతో, ఎక్కడ మహిళలు చట్టసభల్లోకి అడుగుపెట్టి బీజేపీకి క్రెడిట్ ఇస్తారో అన్న అక్కసుతో ఈ బిల్లును నిలిపివేయడం యావత్ మహిళా లోకానికి, వారి హక్కులకు జరిగిన ఘోర అవమానం అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో బీజేపీకి మైలేజీ రావొద్దని రాత్రికి రాత్రి కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కుట్ర చేశారని, 'నువ్వు కొట్టినట్లు చేయ్.. నేను ఏడ్చినట్లు చేస్తాను' అని ఒకరికొకరు డ్రామాలాడుతున్నారని అన్నారు. నారీ శక్తికి ద్రోహం చేసిన కాంగ్రెస్‌ను వదిలిపెట్టే ప్రసక్తి లేదని వారు మండిపడ్డారు. 33 శాతం రిజర్వేషన్లు మహిళాలోకానికి గొప్ప వరం లాంటిదని, దీనివల్ల నిర్ణయాధికారాల్లో మహిళలు భాగస్వామ్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొత్త రామ్ రెడ్డి, బచ్చిగళ్ల రమేష్, తూళ్ల నరసింహ గౌడ్, కొంద్రు పురుషోత్తం, కంధాల బల్‌దేవ్ రెడ్డి, కరాడి శ్రీలత అనిల్, లక్ష్మి, బిక్షపతి, మల్లెల ప్రేమ్, కొలన్ రవీందర్ రెడ్డి, నందగిరి, సురేష్, గుండా కృష్ణ, కంచమోని దాసు, ధారా వెంకటేష్, నాగరాజు, మారగోని విశాల్, కొమ్మం శివ తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలు ఫైర్ సేఫ్టీ నిబంధనలు కచ్చితంగా పాటించాలి

- రంగారెడ్డి జిల్లా ఫైర్ అధికారి, జి మురళి మనోహర్ రెడ్డి



**మహేశ్వరం ఎప్రిల్ 18, (నగరనిజం) :** అన్ని పరిశ్రమల అధికారులు ఫైర్ సేఫ్టీ నిబంధనలను కచ్చితంగా పాటించాలని రంగారెడ్డి జిల్లా ఫైర్ అధికారి జి మురళి మనోహర్ రెడ్డి హెచ్చరించారు. శనివారం మహేశ్వరం అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో విప్రో కంపెనీలో ప్రమాదాలపై పరిశ్రమ అధికారులతో పాటు కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల అధికారులు ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించి అగ్ని ప్రమాదాల జరగకుండా నిరోధించాలని సూచించారు. సిపిఆర్ విధానం రెస్క్యూ విధానాలను ప్రాక్టికల్ గా ఫైర్ సిబ్బందితో అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరిగిన సందర్భంలో ఆందోళన చెందకుండా సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లి 101 నెంబర్ కు కాల్ చేసి అగ్నిప్రమాద కేంద్రానికి సమాచారం అందించాలని ఆయన తెలిపారు. పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు పాంప్లెట్లు పంపిణీ చేసి భద్రత సూచనలు వివరించారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించని పరిశ్రమలపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఫైర్ స్టేషన్ అధికారి జి నాగార్జున, లీడింగ్ ఫైర్ ఫైటర్ పి సాయికుమార్, ఫైర్ ఫైటర్ టెక్నికల్ బి నర్సిరెడ్డి, జితేందర్ రెడ్డి, ఫైర్ ఫైటర్స్ గంగవరం పాండు, కే భాస్కర్, ఎన్ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబ సభ్యులకు చేదోడు,వాదోడుగా ఉంటాం

- లింగంపల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు బత్తుల కిషన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 18 ( నగరనిజం ) :** మృతి చెందిన దంచుక మైసయ్య కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ చేదోడు,వాదోడుగా ఉంటామని బీఆర్ఎస్ నాయకులు బత్తుల కిషన్ రెడ్డి అన్నారు. మంచాల మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన దంచుక మైసయ్య అకస్మాత్తుగా తుదిశ్వాస విడిచారు. ఈ మేరకు శనివారం విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు బత్తుల కిషన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మైసయ్య మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటని పేర్కొన్నారు. మైసయ్య అకాల మరణం తమ హృదయ్యాని ఎంతో కనచివేసిందన్నారు. తన కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో ఎంతో సంతృప్తి కలుగుతుందన్నారు. కడు పేదరికంలో పుట్టిన కుటుంబాన్ని మానవతావాదులు ఆదుకోవాలని కోరారు. మైసయ్య కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రాచకొండ పరమేష్, పులకంటి అమరేందర్ రెడ్డి, పద్మారెడ్డి, వార్డు సభ్యులు దంచుక భిక్షపతి, ప్రమీల కిషన్, శివ, పంతంగి సువర్ణ రామదాసు, సీనియర్ నాయకులు దేవదాసు, బాలయ్య, రాజేష్, రాజేందర్, మహేష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలోఉచిత అన్నదానం




**హైదరాబాద్ ఏప్రిల్ 18(నగరనిజం న్యూస్)** డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు మరియు అవసరమైన వారికి ఉచితంగా భోజనం అందజేశారు.
ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని అన్నదానం సేవలను పొందారు. ఆకలి బాధలను తగ్గించడం మరియు అవసరమైన వారికి సహాయం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.సమాజ సేవలో భాగంగా ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు, మెడికల్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు మరియు విద్యా కార్యక్రమాలు డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ నిరంతరం నిర్వహిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన వాలంటీర్లు మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.




# మహిళా బిల్లుపై కాంగ్రెస్ వైఖరికి వ్యతిరేకంగా బీజేపీ ధర్నా



**వలిగొండ ఏప్రిల్ 18( నగర నిజం):** వలిగొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహిళా బిల్లుపై కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ నాయకత్వం వహించారు.ధర్నాకు ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరు అశోక్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ మహిళల పట్ల ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని ఆరోపించారు. మహిళా బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిన తీరు కాంగ్రెస్ పార్టీ అసలు ధోరణికి నిదర్శనమని విమర్శించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రం, జిల్లా, మండల, గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులను ప్రశ్నించాలని మహిళలకు పిలుపునిచ్చారు.మహిళలకు గౌరవం ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మందుల లక్ష్మి, జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, అశోక్ రెడ్డి, మంద నరసింహ ముదిరాజ్, కందుల తానేష్ గౌడ్, రాస వెంకట్, రామ నర్సు, నాగయ్య, ఆనంద్, పద్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల మహిళా నాయకులు అండాలు, అనిత, మండల పదాధికారులు నాగరాజు, అమరేందర్, రంజిత్ రెడ్డి, లింగస్వామి, దయాకర్, వార్డ్ మెంబర్ అరుణ్, మండల నాయకులు మహేష్, మత్స్యగిరి, జంగయ్య, వెంకటేశం, రవి, శేఖర్, రాజేశ్వర చారి, సురేష్ మరియు వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించడాన్ని నిరసిస్తూ సీఎం

# రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించిన బిజెపి





- సీఎం రేవంత్ రెడ్డి ఇంటి దగ్గర రోడ్డుపై బైఠాయించి నిరసన
- టిలిపిన బిజెపి
- స్టేట్ మీడియా ప్యానెలిస్ట్ డా. ప్రభా గౌడ్
- ఆమెను అడ్డుకుని అరెస్ట్ చేసి జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు

**హైద్రాబాద్ ఏప్రిల్ 18 (నగరనిజం న్యూస్):** మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించడాన్ని నిరసిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఇంటినిబిజెపి ముట్టడించింది. సీఎం రేవంత్ రెడ్డి ఇంటి దగ్గర రోడ్డుపై బిజెపిస్టేట్ మీడియా ప్యానెలిస్ట్ డా. ప్రభా గౌడ్ బైఠాయించి నిరసనటిలిపింది. దీనితో ఆమెనుపోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేసి జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా డా.. ప్రభా గౌడ్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ గారు 33% రిజర్వేషన్లతో 'మహిళా నేతృత్వంలో అభివృద్ధి'కి బాటలు వేస్తుంటే, కాంగ్రెస్ మరియు 'ఇండి' కూటమి కుట్రపూరితంగా దానిని అడ్డుకుని తమ మహిళా వ్యతిరేకతను బట్టబయలు చేసుకున్నాయని..విమర్శించారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ముమ్మాటికీ మహిళా ద్రోహులు అని ఆమె మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్లపై కాంగ్రెస్ కూటమి కాలకూట విషం కక్కిందని, మహిళలందరినీ ఓడించినందుకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కూటమి సంబురాలు చేసుకుంటుందని.. ప్రతి తల్లి, అక్కా, చెల్లి ఇలా అందరికీ ఇది అవమానకరమైన రోజు అని అన్నారు. త్వరలోనే మహిళలంతా కలిసి కాంగ్రెస్ కూటమికి బుద్ధి చెప్పే రోజులు రాబోతున్నాయని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ దృష్టిలో మహిళలంటే కేవలం ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీలు మాత్రమే కావచ్చు అని అన్నారు.డీలిమిటేషన్ సాకుతో, ఎక్కడ మహిళలు చట్టసభల్లోకి అడుగుపెట్టి బిజెపికి క్రెడిట్ ఇస్తారో అన్న అక్కసుతో ఈ బిల్లును నిలిపివేయడం యావత్ మహిళా లోకానికి, వారి హక్కులకు జరిగిన ఘోర అవమానం చేశారన్నారు. డూప్లికేట్ గాంధీ. స్టాలిన్, అఖిలేష్ కుటుంబాల మహిళలకు మాత్రమే పదవులుండాలా? మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో బీజేపీకి మైలేజీ రావొద్దని రాత్రికి రాత్రి కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కుట్ర చేశారని, 'నువ్వు కొట్టినట్లు చేయ్.. నేను ఏడ్చినట్లు చేస్తాను' అని ఒకరికొకరు డ్రామాలాడుతున్నారని అన్నారు. నారీ శక్తికి ద్రోహం చేసిన కాంగ్రెస్‌ను వదిలిపెట్టే ప్రసక్తి లేదని డా.. ప్రభా గౌడ్ మండిపడ్డారు.

# మహిళా బిల్లు పట్ల మోడీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

- గులాబీ పార్టీ సీనియర్ నేత రాచమల్ల జయసింహ
- 2023లో ఆమోదం లభించిన మహిళా బిల్లును యధాతథంగా అమలు చేయాలని డిమాండ్
- మహిళా బిల్లుకు డీలిమిటేషన్ తో లింకు పట్ల రాచమల్ల జయసింహ ఆగ్రహం
- మోడీ ప్రభుత్వం ప్రతిపక్షాలను నిందించి తప్పించుకోవాలని చూస్తోందని విమర్శ

రాజేంద్రనగర్, ఏప్రిల్ 18 (నగరనిజం ప్రతినిధి): మహిళా బిల్లు అమలు విషయంలో మోడీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని బీఆర్ఎస్ పార్టీ శంషాబాద్, కొత్వాల్ గూడ డివిజన్ల ఆర్గనైజింగ్ సెక్రటరీ రాచమల్ల జయసింహ విమర్శించారు. మోడీ ప్రభుత్వానికి మహిళా బిల్లు పట్ల చిత్తశుద్ధి ఉంటే డీలిమిటేషన్ తో సంబంధం లేకుండా 2023 లో ఆమోదించిన మహిళా బిల్లును యధాతంగా అమలు చేయాలని రాచమల్ల జయసింహ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వ తప్పిదాల వల్లనే పార్లమెంటులో మహిళా బిల్లు వీగిపోయిందని రాచమల్ల జయసింహ పేర్కొన్నారు. 2023 లోనే పార్లమెంటులో మహిళా బిల్లుకు ఆమోదం లభించిందని, అయితే 10 ఏళ్ల తర్వాత దీనిని అమలు చేస్తామన్న మోడీ ప్రభుత్వం కేవలం రాజకీయ స్వార్థంతో డీలిమిటేషన్ కు మహిళా బిల్లును లింకు చేస్తూ మళ్లీ బిల్లును ప్రవేశ పెట్టడం



విడ్డూరంగా ఉందన్నారు. ఉత్తరాదిలో జరుగుతున్న ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందడానికి మోడీ ప్రభుత్వం రాజకీయ స్వార్థంతో తప్పుల తడకతో మహిళా బిల్లును తెచ్చిందన్నారు. మహిళా బిల్లు విషయంలో ప్రతిపక్షాల చిత్తశుద్ధిని మోడీ ప్రభుత్వం ప్రశ్నించలేదన్నారు. మోడీ ప్రభుత్వానికి మహిళా బిల్లుపై చిత్తశుద్ధి ఉంటే డీలిమిటేషన్ తో సంబంధం లేకుండా 2023 లో ఆమోదం పొందిన మహిళా బిల్లును యధాతథంగా అమలు చేయాలని రాచమల్ల జయసింహ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వ తప్పిదాల వల్లనే పార్లమెంటులో మహిళా బిల్లు వీగిపోయిందన్న జయసింహ..... ఇది మోడీ ప్రభుత్వం నియంతృత్వం పై ప్రతిపక్షాలు సాధించిన విజయమని అభిప్రాయపడ్డారు. దక్షిణాది రాష్ట్రాల్లో పార్లమెంటు స్థానాలను తగ్గించాలనే కుట్రతోనే మోడీ ప్రభుత్వం ఆదరా బాదరాగా మహిళా బిల్లుతో లింకు పెడుతూ డీలిమిటేషన్ బిల్లును తీసుకురావడానికి ప్రయత్నించి విఫలమయ్యిందని ఆయన విమర్శించారు. మోడీ ప్రభుత్వం ఇప్పటికైనా మహిళా బిల్లుపై తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని రాచమల్ల జయసింహ సూచించారు.

## వేములకొండలో ఆధ్యాత్మిక వైభవం: శాస్త్రోక్తంగా శివలింగ పునఃప్రతిష్ట

- వైభవంగా రుద్ర, చండీ హోమాలు.. భక్తిపారవశ్యంలో మునిగితేలిన భక్తులు
- 20న సీతారాముల (శివపార్వతుల) కళ్యాణ మహోత్సవం



**వలిగొండ, ఏప్రిల్ 18 ( నగర నిజం):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వేములకొండ గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గ్రామ పరిధిలోని పురాతన శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి శివాలయంలో శివలింగ పునఃప్రతిష్ట మరియు శ్రీ సుబ్రహ్మణ్యస్వామి (జంట నాగుల) ప్రతిష్టా మహోత్సవాలు శనివారం అత్యంత వేడుకగా జరిగాయి.వేద మంత్రోచ్ఛారణల మధ్య హోమాలు:ప్రముఖ వేద పండితుల బృందం ఆధ్వర్యంలో శాస్త్రోక్త విధానంలో హోమకుండాలను ఏర్పాటు చేసి, మంత్రోచ్ఛారణల మధ్య వివిధ హోమాలను నిర్వహించారు. స్వామివారి అనుగ్రహం కోసం రుద్ర హోమం, గణపతి హోమం, చండీ హోమం, రాజ శ్యామల హోమం మరియు సరస్వతి హోమాలను భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. అనంతరం శివలింగానికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి వంటి పంచామృతాలతో మరియు పవిత్ర జలాలతో విశేష అభిషేకాలను నిర్వహించారు. భగవంతుడిని పవిత్ర ద్రవ్యాలతో స్నానం చేయించడమే అభిషేకమని, ఇది భక్తులకు శుభాలను చేకూరుస్తుందని ఈ సందర్భంగా పండితులు వివరించారు.?కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం:ఈ వేడుక చూడడానికి గ్రామం నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆలయ ప్రాంగణమంతా "ఓం నమః శివాయ" అనే శివనామ స్మరణతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏర్పుల వెంకటేశం, ఆలయ చైర్మన్ ఎల్లంకి సుదర్శన్ రెడ్డి, ఉప సర్పంచ్ అంబటి సాయికుమార్, నీరజా రెడ్డి వెంకటేశ్వర్ల రెడ్డి వార్డు మెంబర్లు కె. జ్యోతి, ఏ. గిరి, ఏ. పద్మ, కే. రామనర్సింహ, శ్రీను, ఎస్. అభినయ, బి. సువర్ణ, స్వర్ణలత, పి. అండాలు పాల్గొన్నారు.అలాగే ఆలయ కమిటీ సభ్యులు కట్ట రమేష్, గాజుల మల్లేష్, అంబటి అంజయ్య, పులిపలుపుల రాములు గౌడ్, కాడిగళ్ల లింగయ్య, ఎస్ కె రసూల్, ఆరూరు రమేష్, గుండు నరసింహ, సాయిరెడ్డి మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

? ఉత్సవాల్లో భాగంగా ఈనెల 20వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరగనుంది. ఈ కళ్యాణ వేడుకకు భక్తులందరూ తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరింది





## ఇంటర్ సప్లమెంటరీ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

### పెద్దాపురం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి



**నాంపల్లి, ఏప్రిల్ 18 ( నగరనిజం ) :**రాష్ట్రంలో ఇటీవల విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో అధిక శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించని విద్యార్థులు కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని రాష్ట్రం లోని జూనియర్ కాలేజ్, గురుకులం, అన్ని ఆదర్శ పాఠశాలలోని జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ లకు పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు నాంపల్లి మండలంలోని పెద్దాపురం ఆదర్శ పాఠశాలలో కూడా ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష లో తప్పిన విద్యార్థులకు ఏప్రిల్ 23 నుంచి మే 12 వ తేదీ వరకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు.ప్రతిరోజు సబ్జెక్ట్ టీచర్లు విధిగా పాఠశాలకు హాజరు కావాలని ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి తెలిపారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప్పరిగూడ గేట్ వద్ద ఆర్టీసీ బస్సులు ఆపాలి

- ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేత



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 18 ( నగరనిజం ) :** మండల పరిధిలోని ఉప్పరిగూడ గ్రామం గేట్ వద్ద ఆర్టీసీ బస్సులు ఆపాలని గ్రామస్థులు కోరారు. ఈ మేరకు శనివారం ఉప్పరిగూడ గ్రామ ఉపసర్పంచ్ కావ్య వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థులు ఆర్టీసీ డిపో మేనేజర్ సుజాతకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆర్టీసీ బస్సులు ఉప్పరిగూడ గేట్ వద్ద బస్సులు ఆపడం లేదన్నారు. దాంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయాణికులు బస్సులు ఆగక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత ఆర్టీసీ అధికారులు చొరవ తీసుకుని ఉప్పరిగూడ గేట్ వద్ద ఆర్టీసీ బస్సులు ఆపాలని కోరారు. దీనికి డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఏను లావణ్య శేఖర్ రెడ్డి, మహేందర్, మడుపు పద్మ, బీజేపీ మండల మాజీ అధ్యక్షులు శ్రీశైలం, గ్రామస్థులు వెంకట్ రెడ్డి, బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, మాజీ వార్డు జక్కుల శివకుమార్, ప్రభాకర్, వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించాలి : ట్రాఫిక్ సీఐ



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 18 ( నగరనిజం ) :** ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ సీఐ జితేందర్ రెడ్డి సూచించారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమంలో శనివారం ఇబ్రహీంపట్నంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ... డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్, సీటు బెల్టు ధరించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ట్రాఫిక్ నియ మాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. స్పీడ్ కంట్రోల్, ట్రాఫిక్ నియమా లు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎవిఎన్ గ్లోబల్ లేక్ వ్యూ ఫీల్డ్ స్కూల్ వద్ద స్కూల్ బస్సులను చెక్ చేసి, స్పీడ్ గవర్నర్, ఫస్ట్ ఎయిడ్ కిట్, డ్రైవర్ లైసెన్స్, బస్సు అటెండర్ ఉన్నారా లేరా, తదితర అంశాలను చెక్ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, బైక్ రైడర్లు, కారు డ్రైవర్లు, పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**బాలానగర్, ఏప్రిల్ 18 (నగరనిజం న్యూస్)**బాలానగర్ లోని రాజు కాలని కమ్యూనిటీ హాలులో జనహిత సేవా ట్రస్ట్, హెయిల్ టాటామణి చారిటబుల్ ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 150 మందికి సేవలు అందించారు. వైద్య శిబిరంలో కిమ్స్ ఆసుపత్రికి చెందిన ఆర్థోపెడిక్, గైనకాలజి, పెడియాట్రిక్స్, జనరల్ ఫిజిషియన్ వైద్యులు, ప్రతి ఒక్కరికి బీపీ, సుగర్ పరీక్షించి మందులను కూడా ఉచితంగా అందజేశారు. భారత్ వికాస్ పరిషత్ ద్వారా 95 మంది మహిళలకు హిమోగ్లోబిన్ శాతం పరీక్షించి, రక్త హీనత ఉన్నవారికి ఐరన్ ఫోలిక్ మాత్రలను అందజేశారు. ఈ శిబిరంలో హెయిల్ టాటామణి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ కాకుమాను లూర్థు జ్యోతి, డైరెక్టర్ డాక్టర్ పొలంకి జగదీష్ కుమార్, సభ్యురాలు ప్రేమలత, జి.రాజు, అప్సా సిబ్బంది బుగ్గయ్య, రాణి,ఫిజియోథెరపిస్ట్ ఎం. శ్రీనివాస్, మెడికల్ క్యాంప్ కోఆర్డినేటర్ బి.నర్సింగ్ రావు, కిమ్స్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ విక్రమ్ పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE